రైతుల పక్షాన పోరాటానికి జైలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 330 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 24 నవంబర్ 2024

## మహాయుతి కూటమి చరిత్రాత్మక విజయం..

**ఢిల్లీ, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలనలు గెలిచాయని.. ప్రజల అభివృద్ధి, అభ్యున్నతి కోసం మహాయుక్తి కూటమి ప్రభుత్వం ఇదే విధంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు.. జార?ండ్‌లో అధికారం దక్కించుకున్న ఇండియా కూటమికి ప్రధాని అభినందనలు చెప్పారు. బీజేపీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతీ ఒక్క కార్యకర్తను చూసి గర్వపడుతున్నట్లు నరేంద్ర మోదీ వెల్లడించారు.



## ఇది ప్రజల విజయం : ప్రియాంక గాంధీ

**వయనాడ్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వయనాడ్‌లో భారీ విజయం సాధించారు. తన అభ్యర్థిపై ఏకంగా 4.04 లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిచారు. వయనాడ్ నుంచి మొదటిసారిగా పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక గాంధీ ఇలా భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదంటూ కొనియాడారు.



## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

- మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటీఆర్



**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ వివరాలు 2లో

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం



**వయనాడ్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ వివరాలు 2లో



## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

**తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి**

**కరీంనగర్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల వివరాలు 2లో

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

- కార్యాచరణ రూపొందించాలని ఆదేశం
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, వివరాలు 2లో

- సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్
- ఈ నెల 27న ఖాతాల్లో జమ
- సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్




**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు వివరాలు 2లో

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

- ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.



## అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు

**- లంచం ఆరోపణలపై వైఖరిని స్పష్టంచేయాలని కోరిన కమిషన్**



**న్యూఢిల్లీ,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీతో పాటు ఆయన మేనల్లుడు సాగర్‌కు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు జారీ చేసింది. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులను పొందేందుకు 265 మిలియన్ డాలర్ల (రూ.2,200 కోట్లు) లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కమిషన్ కోరింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అలాగే మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు పంపింది. ఈ నెల 21న న్యూయార్క్ ఈస్ట్రన్ కోర్టు నుంచి నోటీసులు పంపింది. సమన్లు అందుకున్న 21 రోజుల్లోగా వివరాలు 2లో

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన..చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖసెక్రటరీప్రశాంత్‌జె.పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్ఛేంజ్ కమిషన్ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

సమాధానం ఇవ్వాలని చెప్పింది. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికన్ ఇన్వెస్టర్లను మోసం చేశారని, ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చినట్లు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛ్సేంజ్ కమిషన్ ఆరోపించిన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికాలో క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గౌతమ్ అదానీపై విదేశీ లంచం, సెక్యూరిటీల మోసం, వైర్‌ఫ్రాడ్ కుట్ర, సంబంధిత అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. రెండు దశాబ్దాల్లో రెండు బిలియన్ డాలర్ల విలువైన సోలార్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అదానీ 250 మిలియన్ డాలర్లకుపైగా లంచం ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆరోపణలను ఖండించింది. కంపెనీ కార్యకలాపాలు అన్నిరంగాల్లో పారదర్శకత, నిబద్ధతను ప్రదర్శిస్తామని పేర్కొంది. వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులకు పూర్తిగా కట్టుబడి ఉండే చట్టాలను గౌరవించే సంస్థ అని పేర్కొంది.

# రైతులకు అవగాహన కల్పించే సదస్సు

- ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సు ఏర్పాటు
- అధునాతన సాగు పద్ధతులపై అవగాహన
- సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు
- వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

## కర్నటకలో కాంగ్రెస్ జోష్

- మూడు ఉప ఎన్నికల్లో ఘన విజయం
- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. శిగ్గావ్, సందూరు, చెన్నపట్నలలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సీఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు 'ఎక్స్' వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించిన ఈ విజయం ఓ అద్భుతంలా కనబడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషిచేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి, మాజీ సీఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై.. శిగ్గావ్, సందూరు స్థానాల్లో భాజపా అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో భాజపా అభ్యర్థి బసవరాజ బొమ్మై, చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి కుమారస్వామి, సందూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు



అనివార్య మయ్యాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండు స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది.

## రైతుల పక్షాన పోరాటానికి జైలు

- పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ
- రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య

**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్



సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశు పాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

- రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ
- టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు



**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురిపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ%ౌ% ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు. కేవలం సినిమాలే కాకుండా బండ్ల రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యే టికెట్ కూడా ఆశించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక గతంలో చాలా సార్లు తనకు రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని చెప్పగా మరోసారి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**హైదరాబాద్,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. అక్టోబర్ 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే రోజు మొదటి విడతలో మంజూరైన 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారు. లైబ్రరీలో 5 వేల పుస్తకాలు, కంప్యూటర్ సెంటర్‌లో 60 కంప్యూటర్లు ఉంటాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉంటాయి. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల కిందటి నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలుల తీవ్రత తదితర వాతావరణ అంశాల్ని ఆర్కిటెక్ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాతావరణ అనుకూల భవనాలను డిజైన్ చేసింది. ప్రతి డార్మిటరీ గదిలో 10 బెడ్‌లు, రెండు బాత్‌రూములు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.ప్రతి క్యాంపస్‌లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్‌డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్‌స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి విడతలో కొడంగల్, హుస్నాబాద్, హుజూర్‌నగర్, ములుగు, ఖమ్మం, కొల్లాపూర్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, అచ్చంపేట, తిరుమలగిరి, మధిర, నల్గొండ, మంథని, పాలేరు, వరంగల్, అందోలు, భూపాలపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్ నిర్మించనున్నారు.

# నేడు జరిగే గౌడ కార్తిక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**● గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖిల వరంగల్ చిల్డ్రన్ పార్క్ లో నేడు(ఆదివారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుచున్న 22వ, గౌడ కార్తిక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ మీ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండ సురేఖ, దనుసరి సీతక్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వస్తున్నారని, ఈ కార్యక్రమం నందు కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు, పిల్లలకు, పెద్దలకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయని, రాష్ట్రము లో ఎంతో పేరుగాంచిన ఖిలో వరంగల్ లో జరుగుతున్న ఈ గౌడ కార్తీక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# నిజమైన అర్హులకు న్యాయం చేసే బాధ్యత నాది

**● పేదలకు ఇవ్వు ఇవ్వడం మా ప్రాథమిక హక్కు, తప్పకుండా మీ ఎమ్మెల్యేగా మీకు ఇల్లు అందిస్తాం ● డబ్బులు ఇచ్చిన, డబ్బులు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు ● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను నిజమైన అర్హులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా గతంలో రెండు పడకల కోసం కేటాయించిన స్థలంలో ఉన్న అర్హులకు ఇళ్లను అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండలోని అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ లలో పర్యటించారు. నేరుగా స్థానిక ప్రజల అవస గృహాలను పరిశీలించారు.నిర్మాణం చేపట్టి చాలా ఏళ్లుగా తమ స్వార్థ రాజకీయాల కోసం,దళారుల లబ్దిల కోసం జాప్యం చేశారాని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. నాలుగు నుంచి ఐదు సార్లు జిల్లా కలెక్టర్,ఎంపీతో చర్చలు జరిపినామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు పడకల ఇళ్లకు ప్రభుత్వం కొత్త విధివిధానాలను రూపొందిస్తున్న క్రమంలో కొద్దిగా జాప్యం జరిగినా మాట వాస్తవమే. గతంలో కూడా చెప్పిన,ఎన్నికల ముందు కూడా చాలా సందర్భాల్లో చెప్పిన డబ్బులు ఇచ్చిన వాళ్లకు,అర్హులు కానీ వాళ్లకు ఇల్లు రావని, మా పార్టీ వాళ్ళు అయినా,ప్రతిపక్ష పార్టీ వాళ్ళైనా డబ్బులు తీసుకుంటే సహించేది లేదన్నారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో భూ నిర్వాసితుల లబ్ధిదారుల పేర్లు ఉన్నాయి.వాళ్ళకి చట్ట ప్రకారమే ఇళ్లను అందిస్తాం పోతన నగర్, న్యూ శాయంపేట నిర్వాసితులకు ఇళ్లను అందించే భాధ్యత నాది.నేను గతంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఒక్కరి సమస్య చూసిన తప్పకుండా న్యాయం చేస్తాను. ఇళ్ల పేరుతో డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్లను బాజాప్తా జైల్లో పెట్టిస్తా.. అని స్పష్టం చేశారు. మా ప్రజా ప్రభుత్వం తెరిచిన పుస్తకం లాగా పరిపాలన కొనసాగిస్తుందని, ఇల్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్నా కాంగ్రెస్య అధ్యక్షులు బంక సంపత్, నాయకులు తోట పవన్,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్పి జన్మదిన వేడుకలు

**● ఆర్ఎస్పీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన చాతల్ల వేణుగోపాల్**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పీసీ డబ్ల్యూ న్యూస్):** హనుమకొండ భీమారంలో శనివారం డాక్టర్ ఆర్, ఎస్, ప్రవీణ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని లార్డ్స్ అనాథ వృద్ధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్పీ టీం జిల్లా ఇంచార్జ్ చాతల్ల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చాతల్ల వేణుగోపాల్ మాట్లాడుతూ.. స్వేరోస్ ఇంటర్నేషనల్ ఫౌండర్ సుప్రీం స్వేరో డాక్టర్, ఆర్, ఎస్ , ప్రవీణ్ కుమార్ తెలంగాణ గురుకులాల కార్యదర్శిగా ఉన్న సమయంలో ఎంతోమంది పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన దార్శనికుడు అని అతను చేసిన సేవలను కొనియాడడం జరిగింది అంతేకాకుండా ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆరు సంవత్సరాల పదవి ఉన్న ఐపీఎస్ అడిషనల్ డీజీపీ పదవికి రాజీనామా చేసి అనునిత్యం ప్రజల మధ్యలో ఉండుకుంటూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న గొప్ప నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ అని, అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్, అశ్రమం నిర్వాహకులు డాక్టర్ నరేష్, కుమ్మరి సుభాష్, మూల నరోత్తము రెడ్డి, సౌరం రవితేజ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ మాజీ డైరెక్టర్‌ను పరామర్శించిన పెద్ది

**నర్సంపేట,నవంబర్ 23 (పీసీ డబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు %ఢ% జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారి స్వగృహానికి వెళ్లి పరమర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి వెంట పట్టణ అధ్యక్షులు నాగెలి వెంకటనారాయణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,దేవోజు సదానందం,శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వర్ధన్నపేట కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 6 మంది లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల 6 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్, మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యకంబ్ర చారి, సౌరం అభిలాష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చేర్ల స్టాలిన్, గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, నర్సింగోజు నరేందర్ చారి, లింగాస్వామి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 48 డివిజన్ చెందిన ఇటీవల రామిండ్ల విజయకుమార్ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంలో మృతిచెందగా.., విజయ్ ప్రభుత్వానికి విద్యుత్ శాఖ రాష్ట్ర ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా గా మంజూరు అయిన రూ. 5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు క్యాంపు కార్యాలయంలో ట్రాన్స్కో అధికారులతో కలిసి చెక్కును అందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అబుబాకర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, నాయకులు ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, విద్యుత్ శాఖ అధికారులు ఏడి సుబ్రహ్మణ్యం, ఏఈ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ సర్పంచ్‌లకు రావలసిన పెండిగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**● తాజా మాజీ సర్పంచ్‌ల ఐక్య కార్యాచరణ సమితి (జే ఏ సి)**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23(పీ సీ డబ్ల్యూ న్యూస్):** ఈ రోజు కరీంనగర్ లోని ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి %ఢ%కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అక్కెన పెల్లి కరుణాకర్ ఆద్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ ల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నిరసన చేస్తూ ఈ నెల 25 వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాజా మాజి సర్పంచ్ లందరూ రావాలని పిలుపు నిచ్చారు ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా తాజా మాజి సర్పంచ్ ల ఐక్య కార్యాచరణ సమితి (జే ఏ సి) నూతన కమిటీని ఏర్పాటు చేశారుజిల్లా అధ్యక్షులు:గా జోగు లక్ష్మిరాజం(సాగర్) గౌరవ అధ్యక్షులుగా మెచినేని నవీన్ రావు,ఉపాధ్యక్షులుగా సెమళ్ళ మేఘరాజ్, మంజుల.ప్రధాన కార్యదర్శి గా జగన్ మోహన్ గౌడ్,కారదర్శిగా మడిపెల్లి గంగాధర్.ఉమ్మెంతుల అభిషేక్ రెడ్డి,ఎం డి నజీర్,రంజిత్ రావ్,వేముల దామోదర్, రేండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్,వద్లూరి అనిత,ఆదిమల్లు, తాళ్ళ విజయ లక్ష్మీ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య,కార్యదర్శి గున్నాల లక్ష్మీ, సోషల్ మీడియా కన్వీనర్ రాసురి రాజేశం మొదలైన వారు పాల్గొన్నారు

# సర్వే వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలి: కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పీసీ డబ్ల్యూ న్యూస్):** సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేయడంపై ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంపీఎస్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు శనివారం (23/11/2024) నుండి 30వ తేదీ వరకు వివరాల నమోదును పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించా లన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈడీఎం శ్రీధర్, ఎంపిడివోలు, ఎంపీఓలు, ఎంపీ ఎస్ ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ):** జగిత్యాల సీనియర్ అడ్వకేట్ రాధా కిషన్ రావు మనవడు శ్రీమాన్ ,అఖిల వివాహ వేడుక కార్యక్రమానికి హైదరాబాద్ లో హాజరై వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు , జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రాధిక దంపతులు. తదితరులు పాల్గొన్నారు

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి: జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్



**మహబూబాబాద్, నవంబర్.23: (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్నుమీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి తేది.26.11.2024 లోపు అందజేయవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# హలో మలా చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ..

**బెల్లం పల్లి, నవంబర్.23: (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మాల మహానాడు మాలా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం హలో మాల చలో హైదరాబాద్ అనే నినాదంతో పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాలల సింహ గర్జన పోస్టర్ ను జిల్లా కన్వీనర్ తోగరి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల లందరి ఏకమై సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కుంభాల రాజేష్ పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుల చిరు సన్మానం

**కోరుట్ల,నవంబర్.23: (పిసిడబ్ల్యూ న్యూస్):** టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో నూతనంగా నియమితులైన మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్ ని చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు.

# కిరాణా షాపులపై దాడులు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

**కోరుట్ల,నవంబర్.23: (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహ న్ ఆదేశాలతో పలు కిరాణా షాపు లపై దాడులు నిర్వహించి 4000 జ రిమానా విధించడం అయినది క మిషనర్ మాట్లాడుతూ పలు షాపు లలో ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్నట్టు దృష్టికి వచ్చినందున షాపులపై దా డులు నిర్వహించి నాలుగువేల జ రిమానా విధించడం జరిగిందని తెలిపినారు షాప్ యజమానులు ప్లాస్టిక్ కవర్ కాకుండా జ్యూట్ బ్యా గులు వాడాలని తెలిపినారు ప్లాస్టిక్ కవర్స్ వాడినచో ఐదు వేల నుండి 20 వేల వరకు జరిమానా విధించ బడుదని తెలిపినారు ప్రజలు ఇంటి నుంచి వచ్చేటప్పుడు కూరగాయ లకు గాని ఇంటి సామానుకు గాని జ్యూట్ బ్యాగు తెచ్చుకోవాలని షా పుయజమానులు జూట్ బ్యాగుల ద్వారా అమ్మకం చేయాలని లేకుం టే జరిమానా విదించబడుదని తెలి పినారు ప్లాస్టిక్ కవర్స్ వాడ టంవలన పర్యావరణానికి ముప్పు కలుగుతుందని తెలిపారు ప్రజలు షాప్ యజమానులు సహకరిం చా లని కోరినారు ఇ న్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్వి రా న్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ జూ నియర్ అసిస్టెంట్ విజయ్ అశోక్ పాల్గొన్నారు



## తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

**మహబూబాబాద్,నవంబర్.23(పిసిడబ్ల్యూ న్యూస్):** మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలలో గల గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ మాసంలో నిర్వహించడానికి ఏర్పా ట్లు చేయడం జరుగుతుందని, కావున జిల్లాలోని ఆసక్తి గల గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు శిక్షణా తరగతులకు హాజరుకా వడానికి తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యాలలో నమోదు చేయించు కోవాల్సిందిగా జిల్లా పౌరసంబ ంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.



## డిజిపి చేతుల మీదుగా ఉత్తమ సేవలకు రివార్డులు అందుకున్న బయ్యారం ఎస్ఐ తిరుపతి



**బయ్యారం,నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించినదుకు బయ్యారం ఎస్ఐ తిరుపతికి తెలంగాణ డిజిపి జితేందర్ చేతుల మీదుగా ఆదివారం డిజిపి కార్యాలయంలో రెండు రివార్డులు అందుకున్నట్లుగా ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.డి పిఎస్ కేసులను 2024 సంవత్సరానికి దోషిగా నిర్ధారించడానికి చూపిన ఆదర్శ ప్రాయమైన పనికి అధికారుల నుండి రివార్డులు అందుకున్నట్లు తెలిపారు. డిజీపి చేతుల మీదుగా రివార్డులు పొందడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. హైదరాబాద్ రాచకొండ కమీషనర్ మహేష్ భగవత్, ఎస్పి స్థాయి అధికారులు, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

● చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామ శివారులో ఉదయం ఏడు గంటల సమయంలో పెట్రోలింగ్ చేయుచుం డగా మూడు ఇసుక లోడు ట్రాక్టర్లు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నడుపుతుండగా ముగ్గురు వ్యక్తులపై 1) బండి కిరణ్ , దామరంచ పల్లి 2) నీటూరి లింగారావు, రాయ పల్లి 3) పట్టెం శంకర్, రేగొండకేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు చిట్యాల ఎస్ఐ శ్రీ శ్రవణ్ కుమార్ తెలిపారు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు ఏఎస్ఐ సమ్మిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ సురేందర్ యాకయ్య కానిస్టేబుల్స్ నవీన్ అస్లం నాగరాజు సందీప్ పాల్గొన్నారు

## ఈ-కామర్స్ వేర్ హౌస్‌లలో ఉద్యోగ అవకాశాలు



**మహబూబాబాద్, నవంబర్. 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ- కామర్స్ వేర్హౌసులలో( మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము మరియు అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకుగాను తేదీ 26.11 2024 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 26.11.2024 న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్ రమేష్ మృతి పట్ల మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సంతాపం





**హుజురాబాద్, నవంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజరాబాద్ పట్టణానికి చెందిన రమేష్ ఎల్కాతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తూ సమయం దొరికినప్పుడు ప్రముఖ డాక్టర్ రామలింగారెడ్డి హాస్పటల్లో ల్యాబ్ లో పనిచేసే వ్యక్తి హుజరాబాద్ పట్టణానికి చెందిన అన్ని వర్గాల ప్రజలతో చాలా మంచిగా ఫ్రెండ్లీగా ఉండేవాడు రమేష్ కరోనా సందర్భంలో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఆ సమయంలో టెస్టులు చేస్తూ వారికి అన్ని రకాల మందులను మెడికల్ షాపుల ద్వారా తీసుకొని వచ్చి కరోనా వచ్చిన వ్యక్తులకు అందజేసిన అలాంటి వ్యక్తి హెల్త్ అసిస్టెంట్ రమేష్ కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య మరణించడం పట్ల కూడా చాలా బాధపడుతూ తన ఇద్దరు బిడ్డలను చదివించుకుంటూ తల్లితండ్రులను చాలా మంచిగా చూసుకుంటూ ఉండే అలాంటి వ్యక్తి రమేష్ మరణం పట్ల తెలంగాణ బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రగాఢ సంతాపం వారి కుటుంబానికి తెలియజేశారు.

## రూ17.14 కోట్లతో మానకొండూర్‌లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు...



**మానకొండూర్, నవంబర్ 23 (పీసీ డబ్ల్యూ న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీ) కింద 17.14 కోట్ల రూపాయల అంచనాలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ మండలానికి 3.02 కోట్ల రూపాయలు,శంకరపట్నం మండలానికి 3 కోట్లు, తిమ్మాపూర్ మండలానికి మూడు కోట్లు, గన్నేరువరం మండలానికి 2.21 కోట్లు, బెజ్జంకి మండలానికి 2.87 కోట్లు, ఇల్లంతకుంట మండలానికి 3.04 కోట్ల రూపాయల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే వివరించారు. పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే ఆయా మండలాల్లో పనులను వచ్చే వారంలో చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. అంతేకాకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

## డ్రగ్స్, సైబర్ క్రైమ్ రాగింగ్ కార్యకలపాలపై శ్రద్ధ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన

● కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 23,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం శ్రద్ధ జూనియర్ కాలశాల విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్, రాగింగ్ వంటి కార్య క్రమాల పై అవగాహనా కార్యక్రమం సి ఐ వెంకటయ్య, ఎస్ ఐ వెంకటేష్ లు నిర్వహించారు కీసర సిఐ వెంకటయ్య మాట్లాడుతు హెల్మెంట్ తప్పని సారిగా పెట్టుకోండి వేగంగా డ్రైవింగ్ చేయకూడదు, మనం చూస్తున్నాం చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయి, ఈ మధ్యనే ఒక స్టూడెంట్ అతి వేగంగా మోటార్ సైకిల్ నడిపి డివైడర్ కు డి కొట్టగా అక్కడికి అక్కడే చనిపోయడు, సైబర్ క్రైమ్ లో పడ కుండ ఉండడం కోసం మన కీసర ఫోలిస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని కాలేజిల్లో ఇలా అవగాహన కార్యక్రమాలు పెట్టడం జరుగుచున్నది, కాబట్టి విద్యార్థులు చెడు మార్గానికి దూరంగా మంచి అలవాట్లకు దగ్గరగా ఉండాలని సూచన చేస్తున్నాను అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్ బ్యూరో అని ఒక బ్యూరోను ఏర్పాటుచేసి దానికి ఒక ఆఫీసరను ఏర్పటు చేసి అందరికి అవగాహన కల్పిస్తున్నది కాబట్టి దయచేసి మీరంతా ఈ సైబర్ క్రైమ్ బారిన పడద్దు, నేను చెప్పేది విద్యార్థులు చదువుకునే సమయంలో మంచి పౌరులుగా తీర్చి దిద్దుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉన్నది దానికోసం ఎవరు రారు, మీరు మంచి పౌరులుగా తయారు ఔతారో అప్పుడు ఉద్యోగ అవకాశాలు వాటంతటా అవే వస్తాయి మీరు వాటి వెంట పడల్సిన అవసరం లేదు, ఈ మధ్య డ్రగ్స్ అంతర్ జాతీయంగా కూడ పెను ప్రమాదంగా తయారు ఐనది, మీ అందరికి తెలుసు దానికి అలవాటు పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారు, ముఖ్యంగా అమ్మాయిలు, అబ్బాయిలు అనే తేడా లేకుండా చెడి పోతుంది, యువత బాగుంటే దేశం బాగుంటది. ఒక సారి గంజాయి, డ్రగ్స్ కు అలవాటైన వ్యక్తి విచక్షణ కొల్పోతాడు తల్లి, తండ్రి తేడా లేకుండా ప్రవర్తిస్తారు కాబట్టి అలాంటి కార్య కలాపాలు మీకు కనిపిస్తే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి దేశానికి ఎంతో మేలు చేసిన వారౌతారు. అంతకు ఎస్ ఐ వెంకటేష్ మాట్లాడుతు సమాజం లో సోషల్ మీడియా చాలా చెలరేగి పోతున్నది అందులో మనకు ఏది కావాలో అదిమాత్రమే ఉపయోగించుకోవాలి అన్నారు, భవిషతలో ఎలాంటి ఉద్యోగం కావాలి అన్న కండక్ట్ సర్టిఫికెట్ అడుగుతారు కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ మథర్, లెక్చరర్ నర్సింలు, సీనియర్ రిపోర్టర్ గణేష్, సుమన్, బన్నీ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక



**రామడుగు, నవంబర్ 23( పిసి డబ్ల్యూ న్యూస్ ):** సిద్దిపేట జిల్లాలో నిర్వహించినటువంటి %ూ+ఖీ% రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో రామడుగు మండలం గోపాలరావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల కు చెందిన ఈ శశివర్ధన్, 8వ తరగతి విద్యార్థి అండర్ 14 విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి, ఈనెల 25, 26 %ం%27 తేదీలలో చత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనబోతున్నాడు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ, విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోపాటుగా క్రీడలలో కూడా మంచి నైపుణ్యాలతో ముందడుగు వేయాలని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని విద్యార్థులకు మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలసిన రాష్ట్ర నేతలు

● మహబూబాబాద్ జిల్లా టీఎస్ జేయు అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ● జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు ● ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి ● తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో వినతి



**మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23 :(పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## 26న తిమ్మాపూర్ మండల అఖిల పక్షాల సమావేశం విజయవంతం చేయండి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 26 న తిమ్మాపూర్ మండలం లోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం నాటి సమావేశం లో సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు. తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబంధించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ (%జీూాజ%) ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు నవంబర్ 26 న తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనం లో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,తాజా మాజీ ప్రతినిధులు,ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్,బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,సీపీఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ,బిఆర్ఎస్ బోయిని తిరుపతి,నాయకులు సంగుపట్ల మల్లేశం,బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, నాయకులు అబ్దుల్ సమాద్,ఉప్పులేటి రాజు,మాతంగి రాజయ్య, అలవాల నగేష్ పాల్గొన్నారు.

## క్రూరత్వానికి పరాకాష్టగా నిలిచిన ఎన్ కౌంటర్

● సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్.

● శుక్రవారం రోజు బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ పై ఖండన.



**సంగారెడ్డి, నవంబర్-23, (పిసీడబ్ల్యు న్యూస్)ప్రతినిధి:** మధ్యభారత దేశం చత్తీస్ ఘడ్, బస్తర్ ప్రాంతంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మానవ హననాన్ని మరియు శుక్రవారంనాడు పదిమందిని పొట్టుకుని, చిత్రహింసలకు గురిచేసి, ఆపై ఎన్ కౌంటర్ పేరుతో కాల్చిచంపడాన్ని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. జరిగిన ఎన్ కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. మనిషిని మనిషిగా గౌరవించే సభ్య సమాజంలో మిలటరీ, బార్డర్ పోలీసుల చర్యలు, వారి విక్రూతమైన క్రూరత్వానికి పరాకాష్టగా నిలుస్తాయని మండిపడ్డారు. ఇంతటి అమానుష, అప్రజాస్వామిక ధమనీతిని ప్రదర్శిస్తున్న మోదీ,అమిత్ షాల ద్వందనీతిని తీవ్రంగా ఖండిచాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులను కోరారు. ఆదివాసీలకు అండగా ఉన్న మావోయిస్టుల నెత్తురుతో ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ దోపిడీకి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎర్ర తివాచి పరిచిందని మండిపడ్డారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రాల అడవిలో ఆదివాసీ ప్రజల నెత్తురుకు మరిగిన బీజేపీ నరేంద్రమోడీ, అమీషా ఆధ్వర్యంలోనే మావోయిస్టు లను అంతం పేరిట ఆపరేషన్ గ్రిన్ హంట్, ఆపరేషన్ కాగర్ పేరుతో ఈ సంవత్సరం ఆరు నెలల కాలంలోనే వెయ్యి మంది మావోయిస్టు, అమాయక ఆదివాసీలను కాల్చి చంపారని ఆరోపించారు. ఇది కేవలం దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులు బడ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకేనని, అడవుల నుండి ఆదివాసీలను తరిమి వేసేందుకే దండకారణ్యంలో పోలీసు క్యంపులను వేసి, ఆదివాసీలను పట్టుకొని కాల్చి చంతున్నారని ఆగ్రహించారు. హక్కుల ఉద్యమ కారులను అర్బన్ నక్సలైట్ల పేర్లమీద జైలో వేస్తూ, ప్రజల కనీస హక్కులను కూడా దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. మావోయిస్టులను చంపి, వారి శవల ముందు డ్యాన్సులు, కేరింతలు, కొట్టడం కనీస ఇంగిత జ్ఞానం లేకుండా కేంద్రంలో ఉన్న మనువాద కాషాయ కూటమి ప్రభుత్వం మానవతా విలువలు ధ్వంసం చేస్తున్నదనని అన్నారు. ఇప్పుడు ఉన్న బ్రాహ్మణీయ దోపిడీ వ్యవస్థను కుకిటి వెళ్ళతో పెకిలించాలని పిలుపునిచ్చారు. 2024, జనవరి-1 నుండి మావోయిస్టులతో పాటు ఆదివాసులను కాల్చి చంపిన సంబందిత మిలటరీ, పోలీసు అదికారులపై హత్య నేరం కేసులు నమోదు చేసి, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని ప్రబాకర్ డిమాండ్ చేశారు.

# మహారాష్ట్ర గెలుపుపై కరీంనగర్లో బీజేపీ శ్రేణుల సంబరాలు..

- మరాఠా ప్రజలు ఎన్డీఏ మోడీ ప్రభుత్వం పై విశ్వాసం ఉంచారు..
- మోడీ ఇచ్చిన ఏక్ హైతో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారు..
- కాంగ్రెస్ కుల, మత రాజకీయాలను వ్యతిరేకించారు..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.. వాఖ్యలు.



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23(పీ సీ డబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల శనివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ సంబరాలు నిర్వహించింది. డప్పు లు వాయించి, టపాసులు పేల్చి , స్వీట్లు పంపిణీ చేసింది. ఇట్టి సంబరాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం మహారాష్ట్ర ఎన్నికల వైపు చూసిందని , ఉత్కంఠ పోరులో మరాఠా ప్రజలంతా మోడీ ఎన్డీఏ ప్రభుత్వం పైనే విశ్వాసముంచి ఘనవిజయాన్ని అందించినందుకు కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కూటమి తప్పుడు ప్రచారాలు, కుల, మత రాజకీయాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని , ఈ ఫలితాలు కాంగ్రెస్ కూటమికి చెంపపెట్టు లాంటివన్నారు. ముఖ్యంగా మారాట ప్రజలు కులగనను వ్యతిరేకించారని , ప్రధాని మోడీ ఇచ్చిన ఏక్ హై తో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, కేవలం ఉచిత పథకాలు, అడ్డగోలు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మాత్రమే రాజ్యమేలుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాలను దివాలా తీయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వ గ్రాఫ్ పెరిగిందని , ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసం నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇట్టి సంబరాల్లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్ , కొలగాని శ్రీనివాస్, పవన్ , బండ రమణారెడ్డి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , సత్యనారాయణ రెడ్డి, ఏన్నం ప్రకాష్ , రాజిరెడ్డి , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండారు గాయత్రి, శిల్ప వేదం, వరాల జ్యోతి , పుప్పాల రఘు, శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, లడ్డు ముందడ, రాజు, శివానందం, మొండన్న తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకాలు పండించిన రైతులకు బోనస్ డబ్బులు జమ, రైతుల హర్షం



**జగిత్యాల రూరల్ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో సన్న రకాలు అమ్మిన రైతులకు ప్రభుత్వ బోనస్ డబ్బులు జమ కావడం పట్ల రైతులు హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఐకెపి ఎపియం మాట్లాడుతూ వెల్దుర్థి ఐకేపీ కేంద్రంలో ఎక్కువగా సన్న రకాల ధాన్యం రావడం జరిగిందని ఇప్పటివరకు 928 క్వింటాళ్లు కొనుగోళ్ళు చేయగా 428 క్వింటాళ్ల ధాన్యం కి కనీస మద్దతు ధరతో పాటు 500/- బోనస్ రావడంసంతోషంగా ఉందని, రైతులుకూడా ఆనందంగాఉన్నారని,రైతులు మధ్య దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర,బోనస్ పొందాలని అన్నారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహకులు బోనస్ పొందిన రైతులకు మిఠాయిలు పంచి అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపియం వి.గంగాధర్,ఏ.ఇ.ఓ. రమ్య,సి.సి.మరియా, వి.ఓ.ఏ.జల, రైతులు చిన్నగంగరాజం, మల్లయ్య,రెడ్డి,రాజాం,గట్టు మల్లయ్య, బుజ్జమ్మ, కేంద్ర నిర్వాహకులు, పలువురు రైతులు ఉన్నారు.

# సర్వర్ సతాయింపుతో ఆన్లైన్ కుటుంబ సర్వే రికార్డుల కంప్యూటరీకరణ...



**బయ్యారం, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం కుటుంబ,కుల,ఆర్థిక,సామాజిక కుల ఘణన అధికారులు మండల కేంద్రంలో ఈ నెల 9 న ప్రారంబించారు.సర్వే సందర్భంగా బయ్యారం మండలంలోని 15414 కుటుంబాలకు ఇంటింటి డోర్ స్టిక్కర్ లు వేశారు.106 మంది ఎన్యుమరేటర్లకు ,10 మంది సూపర్ వైజర్లతో సర్వే కొనసాగిస్తున్నట్లు మండల ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు.మండలంలో సర్వే నిర్వహించిన డేటా ఎంపిడిఓ కార్యాలయంలో లాక్ రూములలో భద్ర పరిచారు. శుక్రవారం మండలంలో సర్వే నిర్వహించిన డేటాను నామాలపాడు ఏకలవ్య , కొత్తపేట,బయ్యారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాట్లు ఆన్ లైన్ లో సిబ్బంది కంప్యూటర్ లో రికార్డులను ఆన్లైన్లో పొందు పొరుస్తున్నట్లు తెలిపారు.ఆన్ లైన్ సర్వర్ సతాయింపు జరుగుతున్న ట్లు ,54 కాలంలో ఆన్ లైన్ లో ఓ కుటుంబ డేటా 'ఓకే' చూపించి లాస్టు లో డేటా చేయు సందర్భంలో ఆన్ లైన్ సర్వర్ లో సాంకేతిక లోపం వచ్చి 53 కాలమ్స్ డేటా డిలేట్ అవుతుండటంతో కంప్యూటర్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఇంటింటి సర్వే లో బాగంగా కొంత మంది డోర్ లాక్ వేశారు. ఇప్పటి వరకు మండలంలోని సర్వే 94 శాతం పూర్తి చేసినట్లు సమాచారం. డోర్ లాక్ ఉన్న వారు సత్వరమే సర్వే సిబ్బందికి సహకరించి ప్రభుత్వ సర్వేకు సహకరించాలని కోరారు.

# విద్యుత్ ఆగాదంతో పాడి గేదె మృతి



**బయ్యారం,నవంబర్ 23(పి సి డబ్ల్యూ న్యూస్):**బయ్యారం మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిదిలో రైతు యార్లగడ్డ శివరామకృష్ణ రోజు మాదిరిగా శనివారం గేదెలు మేపటానికి తోలుకెళ్తుండగా మార్గ మధ్యలో వ్యవసాయ బావి మోటారు విద్యుత్ వైరు లీకేజ్ వల్ల షాక్తో పాడిగెదె మృతి చెందినట్లు కొత్తపేట పశు వైద్యాధికారి భూక్యా లక్ష్మీ తెలిపారు.పాడి గేదే మృతితో రైతుకు లక్ష ఇరవై వేల రూపాయల నష్టం జరిగినట్టు తెలిపారు.పాడి గేదె మృతితో గేదెలే జీవనాధారంగా బతుకుతున్న రైతు.. కన్నీటి పర్వతమయ్యాడు. అనంతరం స్థానిక వెటర్నరీ డాక్టర్ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సిబ్బంది ప్రకాష్ రెడ్డి, జెవిఓ రామ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సంతోషం వ్యక్తం చేసిన పుల్లారావు



**నర్సంపేట నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట బిజెపి జిల్లా నాయకులు పుల్లరావు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై నర్సంపేట నియోజకవర్గం కంటెస్టెంట్ భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు.. ఘన విజయం సాధించిన మహాయుతి కూటమికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.యావత్ భారతదేశ ప్రజలందరూ కూడా భారతీయ జనతా పార్టీ నాయకుడైనటువంటి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క నాయకత్వాన్ని ఎలా సమర్థిస్తున్నరో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. భారతదేశ అభివృద్ధికి రాచబాట వేసింది మన నరేంద్రుడే, పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు.ప్రపంచ దేశ విదేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు అతి ఉన్నతమైన స్థానాల్లో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి ఆ మహనీయుడు మన నరేంద్రుడి నాయకత్వం బలపరిచి,వారిని ఆశీర్వదించి, అభిమానించి, ఆక్కున్న చేర్చుకున్న మహారాష్ట్ర ప్రజలకు మరియు మహారాష్ట్ర బిజెపి కార్యకర్తలు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు.

# అమరవీరులకు ఘనమైన విప్లవ నివాళులు

- స్థానిక ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి పోరాడుదాం
- ఇఫ్టూ(శ్రామిక స్పందన) జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ పిలుపు
- ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన జరిగిన స్థానిక అమరవీరుల సంస్మరణ సభ






**జోహార్ నగర్ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నవంబర్1 నుండి 30 వరకు గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా శనివారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక అమరవీరుల సంస్మరణ సభ జరిగింది2006, సెప్టెంబర్-6న బాలాజీనగర్, మోహన్ రావు కాలనీకి చెందిన బండి రమణక్క(పిఓడబ్ల్యూ-స్త్రీ శక్తి మహిళా సంఘం) మరియు బండి గోపాల్, సెప్టెంబర్-22న పాల్వంచ భూటకపు ఎన్ కౌంటర్లో అడ్డగుట్టకు చెందిన మోజేషన్న(ఇఫ్టూ), 2014, ఏప్రిల్-1 చెన్నాపురం మల్లక్క(పిఓడబ్ల్యూ), 2015, అక్టోబర్-2 వికలాంగుల కాలనీకి చెందిన ఎన్.సుదర్శన్(ప్లాట్ల సాధన పోరాట కమిటీ), 2016, మార్చి-28 నందమూరి నగర్ చెందిన గడిపే కమలక్క(పిఓడబ్ల్యూ) మరియు అడ్డగుట్టకు చెందిన ప్రగతిశీల ఆటో కార్మిక యూనియన్ మైసయ్యల సంస్మరణ సభ జరిగింది. 2024, నవంబర్-23న ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పెర్క సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ, ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరై ప్రసంగించారు. జవహర్ నగర్ ప్రాంతంలో అమరులు చూపిన దారిలో స్థానిక ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని బడిగే వెంకటేష్ పిలుపునిచ్చారు. మనిషిని మనిషి ప్రేమించే సమాజం కోసం, దోపిడీ, పీడన అణిచివేత, వివక్షత లేని సమసమాజ స్థాపనకోసం ఉద్యమించాలని కోరారు. అనంతరం సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, అమరవీరులకు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, ఆదివాసి ప్రజలపై బస్తర్ ప్రాంతంలో జరుపుతున్న మానవ హననాన్ని వెంటనే ఆపి, కేంద్ర, రాష్ట్ర మిలటరీ, పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, మరియు రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలు చేశారు. యమునా, సరిత, రమేష్, కుమ్మరి మైసయ్య తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్జేయు వినతి
- జర్నలిస్టుల సంక్షేమానికి సై అన్న సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 23,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు ఇల్లా స్థలాల సమస్యలను సైతం పరిష్కరిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నేతలు మాట్లాడుతు తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# బస్సులో మర్చిపోయిన మొబైల్ అందజేసిన ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్



**నర్సంపేట, నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డిపో కి చెందిన టీఎస్ 03జడ్0455 సూపర్ లగ్జరి బస్సు ఉప్పల్ నుండి హనుమకొండ వచ్చే ట్రిప్పు యందు హైదరాబాద్ పట్టణానికి చెందిన ఎం. నగేష్ అనే ప్రయాణికుడు తన యొక్క మొబైల్ ఫోన్ సుమారు 32000వేల విలువగలది బస్సులో మర్చిపోయి మధ్యలోనే దిగిపోయాడు. అది గమనించిన బస్సు డ్రైవర్ హరిసింగ్, (స్టాఫ్ నెంబర్ 650842) డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కి మొబైల్ ఫోన్ ప్రయాణికుడు మర్చిపోయిన విషయం తెలుపగ డిఎం ఆదేశానుసారం హనుమకొండ బస్టాండు యందు స్టేషన్ మేనేజర్ ఆధ్వర్యంలో డ్రైవర్ హరిసింగ్ అక్కడ డ్యూటీ చేస్తున్న కండక్టర్ హేమలత, కంట్రోలర్ ప్రయాణికుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ప్రయాణికుడు నర్సంపేట డిపో డిఎంకి, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపాడు.అనంతరం డిఎం ప్రసూన లక్ష్మీ డ్రైవర్ హరిసింగ్ ని అభినందించడం జరిగింది.

# అరుదైన చాప క్యాట్ ఫిష్



**జగిత్యాల, నవంబర్ 23( పీసీడబ్ల్యూన్యూస్):** జగిత్యాల పట్టణం లోని చింతకుంట చెరువులో చేపల వేటకు గంగ పుత్రులు వెళ్లగా తులసినగర్ కి చెందిన గంగపుత్రుడు కల్లూరి నవీన్ కు సక్కరమౌత్ క్యాట్ ఫిష్ అనే అరుదైన చేప వలకు చిక్కింది.,ఈ చేపని చేపల మార్కెట్లో కి అమ్మకానికి తీసుకొని రాగా చేపల కొనుగోలు చేయడానికి వచ్చిన వారు ఇలాంటి చేపను అరుదుగా చూడడం అని ఈ చేపలు అరుదుగా ఉంటాయి అని ఇవి ఎక్కువగా ఉష్ణ మండలంలోని మంచినీటి లో ఉంటాయనీ కల్లూరి నవీన్ తెలిపారు., దీనిని ఇంకా కామన్ ప్లేకో లేదా హైపో స్టోమస్ అని కూడా అంటారు అని వివరించారు.

# సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ స్టేట్ లెవల్ పెయింటింగ్ కాంపిటేషన్ విజేతలకు బహుమతులు

**- ముఖ్య అతిథి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 23,(పిసిడబ్ల్యూ న్యూస్):**జ్ఞాన యోధుడు డాక్టర్ రేపల్లి శివ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ పేరట ప్రతి సంవత్సరం నవంబర్ 23 ను ప్రతిజ్ఞ దివాస్ గా జరుపుతారు ఈ సంవత్సరం కూడ సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పెయింట్టింగ్ పోటీ పెట్టడం జరిగింది, సేఫ్ సొసైటీ ఫౌండర్ పైలాన్ కృష్ణ సభ అధ్యక్ష తలో గెలి పొందినవారికి విజేతలకు గొనె లింగ రాజు చేతుల మీదుగా బహుమతులు అందచేయబడింది,ఈ కార్యక్రమం లో గెలుపొందిన విజేతలు వారి తల్లి తండ్రులు సేఫ్ సొసైటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పాడుగుల చంద్రమౌళి స్వేరో, జయప్రకాష్,సన్నీ పండు పాల్గొన్నారు చివరగా జ్ఞాన యోధుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వాట్సాప్ ద్వారా విజేతలకు అభినదనలు తెలుపుతు విజేతలకు మని ప్రైజ్ ప్రకటించి మీ గమ్యం ఆకాశమే హద్దు కావాలి అని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా మహిళా శాఖ నూతన కార్యవర్గం...

**కరీంనగర్ టౌన్, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని గణాంకాల భవన్ లో తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సమావేశాన్ని శనివారం జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా మహిళ అధ్యక్షురాలుగా మడపల్లి లతను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారం సంఘం బలోపేతం కోసం జిల్లా కార్యవర్గాలను నియమిస్తున్నమని అన్నారు.



# కార్యకర్తలకు ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తా: మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజక వర్గ ,బిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ మార్కెట్ ఛైర్మెన్లు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు,పిఏసిఎస్ ఛైర్మెన్, ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట వాసవి కళ్యాణమండపంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. నర్సంపేట నియోజకవర్గం లో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది, పోలీస్ చర్యలు హద్దులు మీరినాయి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసిన పరిష్కారం లేదు మున్సిపాలిటీల్లో,గ్రామాలలో,తండాలలో, భూతగాదలలో పోలీసు ల జోక్యం పెరిగింది .అమాయకుల పైన ముఖ్యంగా గిరిజనుల పైన, దళితులపైన,బలహీనవర్గాలపైన, పోలీస్ లు ఏక పక్షంగా , కేసులు పెడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్ఐ, సీఐలను గుర్తించినాం ,వారికి దీటుగా మండల పార్టీలు పనిచేయాలి. జరుగుతున్న అవినీతి,అక్రమ కేసులపైనా రాష్ట్ర



స్థాయి ఏజెన్సీలు సంప్రదించి న్యాయపోరాటం చేస్తాం. హైకోర్టును ,ఎస్సీ ఎస్టీ కమిషన్లతో పాటు ఏచ్ఆర్సి కి ఫిర్యాదు చేయడానికి, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేసినం, నెక్కొండ,చెన్నారావు పేట, నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు, పోలీస్లు చేస్తున్నా అవినీతి అక్రమాలపైనా అన్ని ఆదారాలు ఉన్నవి. అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు , ధర్నాలకు సిద్ధంగా ఉండాలి.ఎన్ని కేసులు అయిన భయపడవద్దు,పార్టీ అండగా ఉంటుంది. ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తా. ఈ నెల 25 వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో జరిగే లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి.చరిత్ర మలుపు తెప్పిన రోజు నవంబర్ 29 కేసిఆర్ దీక్ష దివాస్ ను నియోజకవర్గంలో పెద్దఎత్తున నిర్వహించాలి.త్వరలోనే కెసిఆర్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఉంటుంది.నర్సంపేట నియోజక వర్గ అభివృద్ధికి నేను స్వయంగా కెసిఆర్ ని ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేపించినారు, వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలి.ప్రజా సమస్యలు రైతుల సమస్యలు అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధాన్యం, పత్తి కొనుగోళ్లకు దిక్కులేదు ,సంవత్సర కాలంలో ఒక్క ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం నర్సంపేట నియోజకవర్గం లో జరగలేదు.నేను తెచ్చిన నిధులతోనే పనులు జరుగుతున్నవి ప్రారంభోత్సవాలు జరుగుతున్నవి అని తెలిపారు.

## అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**రామడుగు,నవంబర్23(పిసీడబ్ల్యూన్యూస్):** రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన హంపి విరుపాక్షి విద్యారణ్య మహాస్వామి జగద్గురు శంకరాచార్యుల చేతుల మీదుగాఅంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా శాంతి కళ్యాణం బద్దం శశిధర్ S/O లక్ష్మారెడ్డి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈనెల 21న ప్రారంభమైన ఉత్సవాలు23 వరకుకొనసాగాయి.గ్రామ పురోహితులుగుండి రాజేశ్వర శర్మమధు శంకర శర్మశ్రీ ఆదిత్య శర్మ వేద పండితుల పురోహితుల మంత్రోచ్ఛారణలమధ్యన అంగరంగ వైభవంగావిగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు కొనసాగాయి. గ్రామ మాజీ సర్పంచ్ జవ్వాజి శేఖర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు మార్కొండ లక్ష్మి కిష్టారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మార్కొండ నరసింహారెడ్డి బద్దం లక్ష్మారెడ్డి బద్దం మైపాల్ రెడ్డి పొన్నం మహేష్ కత్తి మధు చొప్పదండి అనిల్ పెద్ది వైకుంఠం ఉత్సవ కమిటీ గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పురాతన ఈద్గాను పరిశీలించిన వక్ఫ్ బోర్డు స్పెషల్ టీం అధికారులు..ఎంఐఎం నాయకులు...

**• ఈద్గాకు చేయాల్సిన మరమ్మత్తు లను వక్ఫ్ బోర్డు అధికారులకు నివేదించిన ఎంఐఎం నేతలు..**



**కరీంనగర్, నవంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని కళాభారతి పక్కనగల, వన్ టౌన్ ఎదురుగా ఉన్న పురాతన ఈద్గాను హైదరాబాద్ నుంచి వచ్చిన వక్ఫ్ బోర్డ్ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం సభ్యులు, ఎంఐఎం నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఇమయం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జరిగిన అంశాన్ని ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ తో..గులాం అహ్మద్ ఫోన్లో మాట్లాడి జరిగిన అంశాన్ని ఆయన దృష్టికి సైతం తీసుకువెళ్లారు. గురువారం రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో ఈద్గాను ఆనుకొని తవ్విన కందకాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి.. వక్ఫ్ బోర్డ్ అధికారులు పరిశీలించారు. మున్సిపల్ అధికారులు తవ్విన కందకంతో ఈద్గాకు నష్టం వాటిలిందని, పునాది రాళ్లు బయటపడ్డాయని, రెండు మూడు చోట్ల పెద్ద పగుళ్లు వచ్చాయని అంచనా వేశారు. ఈద్గాకు చేయాల్సిన మరమ్మతులను ఎంఐఎం నాయకులు బోర్డు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంఐఎం నాయకుల విజ్ఞప్తి మేరకు, ఈద్గాకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు చేయాల్సిన మరమ్మత్తులపై నివేదికను బోర్డు చైర్మన్ కు సీఈఓ కు అధికారులు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, వక్ఫ్ బోర్డు టాస్క్ ఫోర్స్ అధికారులు ఇబ్రహీం, అసిఫ్ అలీ ఖాన్, జమీరొద్దీన్, జిల్లా సిబ్బంది ఫహాద్ అర్షద్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న జర్నలిస్టులకు ఆసరా అవుతాం

**• జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం... • టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**



**మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23(పి.సి డబ్ల్యూ న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తొర్రూరు కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికిటియుడబ్ల్యూజే(ఐజేయు) అండగా ఉంటుందని, జిల్లాలో ఏ జర్నలిస్ట్ కు అవసరం వచ్చినా, ఆపద వచ్చిన శక్తిమేరకు ఆసరా అవుతామని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు.తొర్రూరు కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి ప్రభుత్వపరంగా అందవలసిన సహాయం కోసం దరఖాస్తులను మహబూబాబాద్ డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ కు అందజేసారు. డిపిఆర్వో పరిశీలన అనంతరం ఇచ్చిన నివేదికను తాము స్వయంగా హైదరాబాద్ వెళ్ళి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని, శేఖర్ కుటుంబానికి అండగా నిలవాలని, అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూడాలని కోరుతామని జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లాకోశాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సుధాకర్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్



**సీరోల్, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్ ):** మండలంలో ఇటీవల వారం రోజుల క్రితం జరిగిన సీరోల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ దాడికి గురైన సుధాకర్ ను పరామర్శించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్. వారి వెంట అంబటి వీరభద్రం మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ సీరోల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొర్రూర్ బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**• మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ రీజినల్‌లో తొర్రూర్ టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఎంతో వెనుకబడి ఉన్నది. బస్టాండ్ ప్రారంభించిన దగ్గర నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక పోవటంతో చాలీచాలని బస్టాండు బస్సుల రద్దీ పెరిగినప్పటికీ కూడా అనుకున్నాన్ని సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికుల అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. గతంలో పాలించిన ఎమ్మెల్యేలు , మంత్రులు బస్టాండ్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయక అలాగే వదిలేయడంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్న దృశ్యం చూసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బస్టాండ్ ప్రాంగణాన్ని ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగుపరచాలని దృష్టితో హైదరాబాదులోని బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని టీజేఎస్ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానికూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుకుంటూ వస్తుంది. తొర్రూర్ బస్టాండ్ నుండి హైదరాబాదు, ఖమ్మం, వరంగల్ ప్రయాణం చేసేందుకు ఇదే మార్గం కావడంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చే బస్సులకు సరిపోను ప్లాట్ ఫారం లేక డ్రైవర్లు కూడా ఏదో ఒక ప్రాంతంలో నిలిపివేయడంతో ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుంది.

## క్రీడపోటీల్లో పాల్గొన్న ఉప్పలపాటి శ్యామలాదేవి, సినీ హీరో సుమన్...



**కరీంనగర్ టౌన్,23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం అంబెద్కర్ స్టేడియంలోనీ ఇండోర్ స్టేడియంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ సీనియర్ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ టు ఆల్ కరాటే చాంపియన్షిప్ కప్–2024 పోటీల్లో భాగంగా నిన్న జరిగినటువంటి కార్యక్రమంలో అలనాటి సినీ హీరో కృష్ణంరాజు సతీమణి రెబల్ స్టార్ ప్రభాస్ తల్లి శ్యామలా దేవి, సినీ హీరో సుమన్‌లు హాజరై సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ చైతన్య విద్యార్థులచే ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం

**• ఈద్గాక సీఐ రమణ మూర్తి , ఎస్ఐ అరుణ్ గౌడ్**





**నర్సంపేట, నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాల నందు ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ రమణ మూర్తి మరియు ఎస్ఐ అరుణ్ పాల్గొని రోడ్డు భద్రత గురించి ,ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థులతో కలిసి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కార్లో సీటు బెల్టు ధరించని వారికి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, కుటుంబ సభ్యులందరూ కూడా సంతోషంగా ఉండవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రావు, పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల డీన్ రాజ్ కుమార్, ప్రోగ్రామ్ ఇంచార్జ్ రమేష్, అజయ్,పిటి శేఖర్ మరియు నిరోష తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోడీకి మరోసారి పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలు

**• బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మరోసారి గెలిచి అధికారంలోకి రావడంతో నర్సంపేట వరంగల్ రోడ్డు చౌరస్తాలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలిచి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మోదీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రదేశాలకు దీటుగా మన భారతదేశంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. ఈరోజున ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, అలాగే ప్రపంచంలోనే గొప్ప నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అని తెలియచేశారు. మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని తెలియజేశారు. దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శులు జల్లి మధు మరియు పాపయ్య, నూతనకంటి శ్రీనివాస్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు సూత్రపు సరిత, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ వార్డ్ మెంబర్ పొదిళ్ల రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, జిల్లా యువ మోర్చా నాయకులు ఎర్ర రాజ, పల్లంకొండ శ్రీను మరియు అన్వేష్, మల్యాల సాంబమూర్తి, శివాంజన్ సింగ్, విజయ్ సింగ్, తౌటం నిశాంత్, బానోత్ రాజేందర్, తప్పెట్ల సతీష్, బట్టు మదన్, కందికొండ శ్రీను, సామల ప్రవీణ్, భక్తుల నాగరాజు, లవన్, విజయ్, రవీంద్ర చారి, రాజు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంటపొలాల అంతర్గత రహదారుల నిర్మాణం కోసం సీఎంకు వినతి

**రామడుగు,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం దృష్ట్య రామడుగు మండలం గోపాలరావుపేట మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మరవేనీ తిరుమల తిరుపతి ముదిరాజ్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు.మార్కెట్ కమిటీ నిధుల ద్వారా పంట పోలాల అంతర్గత రహదారుల నిర్మాణం కోరకు ప్రత్యేక జివో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**టేకుమట్ల, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్లమండలంలోని మందలోరి పల్లె గ్రామంలో మందల రాజిరెడ్డి తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించింది ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జయశంకర్ భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి వారి వెంట అసెంబ్లీ కన్వీనర్ మోర్ రవీందర్ రెడ్డి మండల అధ్యక్షులు చెవ్వ శేషగిరి రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి సంపత్ రావు తిరుపతి రావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ నాయకులు పెండ్యాల రాజు శివకృష్ణ రాకేష్ రెడ్డి రాకేష్ తదితరులున్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**● దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి బిఆర్ఎస్ నాయకుల మాటలు ● అంతటా జెండా పండగ.. ప్రజా పాలన సంబరాలు ● బిఆర్ఎస్ అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు ● ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నారు ● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 23 (పీసీ డబ్ల్యూ న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రియతమ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు నగరంలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నెలకు 60 లక్షల మంది మహిళలు కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ ద్వారా అక్టోబర్ నెల వరకు ఒక లక్షా యాభై ఆరు వేల విద్యుత్ కనెక్షన్ల లబ్ధిదారులకు ఆరు కోట్ల పైచిలుకు సబ్సిడీని ప్రభుత్వం డిస్కంలకు ఉచిత విద్యుత్ కోసం అందించిందన్నారు. 500 రూపాయలకే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండరును అందిస్తున్నామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరిగిందని అంతేగాక కార్పొరేట్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించనందువల్ల పేద మధ్యతగతి ప్రజలు కార్పొరేట్ వైద్యం కోసం విలవిలలాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షలున్న పరిమితిని పది లక్షలకు పెంచి కార్పొరేట్ హాస్పిటలకు ఆరోగ్యశ్రీ బిల్లులను నిత్యం చెల్లిస్తుండడంతో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొందగలుగుతున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేటాయించబోతుందన్నారు. రెండుసార్లు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఒకే చోట కలిసి చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని, గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో ఇటీవలే 40 శాతం డైట్ మెస్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు గురుకులాల విద్యార్థుల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని దుయ్యబట్టారు. కరీంనగర్లో పది రూపాయల పనికి వంద రూపాయలు ప్రజా ధనాన్ని లూటీ చేసిన నాయకులూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ సిస్టం కోసం ఆరున్నర కోట్లు ఖర్చుపెట్టి, చౌరస్తాల సుందరీకరణ పేరుతో, ఇష్టానుసారంగా అంచనా వ్యయం పెంచేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం సబండ వర్గాల సుఖశాంతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సబ్బండ వర్గాల ప్రజలు ఉండాలని వారందరి సమక్షంలో కాంగ్రెస్ జెండా పండుగను గర్వంగా నిర్వహిస్తామన్నారు.బిజెపి కేవలం కౌంటర్ ప్రకటనలిచ్చుడు తప్ప కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క పని చేయని అసమర్థ పార్టీ అని అన్నారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి గా ఉండి కూడా కరీంనగర్ కు ఏమీ చేయలేక పోతున్నారని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నరేందర్ రెడ్డి హితవు పలికారు. ఈ విలేఖరుల సమావేశంలో సమద్ నవాబ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దండి రవీందర్, పోరండ్ల రమేష్,షబానా మహమ్మద్,రజితా రెడ్డి,మేకల నర్సయ్య,జీడి రమేష్,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి,లయక్, సలీం,ముల్కల కవిత, యనమల మంజుల,ఊరడి లత,అస్తపురం తిరుమల,మహా లక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర బిజెపి ఘన విజయంతో వరంగల్ జిల్లాలో విజయ వేడుకలు

**● 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత - మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి విజయ దుందుభి వేడుకలు**





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపొందిన సందర్భంగా 59వ డివిజన్ కేంద్రంలోని వికాస్ నగర్ చౌరస్తా వద్ద శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకోవడం జరిగింది. బాంబులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. 59 వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత–మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపొందడం చాలా ఆనంద దయకమన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొత్త దశరథం పటేల్, జిల్లా నాయకులు నాగపురి వెంకటేష్ గౌడ్, మరికంటి ధనరాజు, చదువు రమణా రెడ్డి, రమేష్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, ఉమా రెడ్డి, సాగర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఆలే భాస్కర్, సాయి, చిలుపురి శరత్, బాసెట్టి మల్లయ్య,వెంకట్ రెడ్డి మల్లికార్జున్, రామచందర్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ విభజన కుట్రలకు అబద్ధపు ప్రచారాలకు మరో గుణపాఠం



**టేకుమట్ల, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని టేకుమట్ల మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ మాట్లాడుతూగత సంవత్సర కాలంగా దేశంలో జాతి పేరుతో మెజారిటీ ప్రజలను విడగొట్టి , రాజ్యాంగం రద్దయిపోతదని, రిజర్వేషన్లు రద్దయిపోతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, అమలుకు సాధ్యం కానీ హామీలతో రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ దాని మిత్ర పక్షాలు ముఖ్యంగా రాహుల్ గాంధీ చేస్తున్న కుట్రపూరిత ప్రయత్నాలకు మహారాష్ట్ర ప్రజలు వారి ఖచ్చితమైన తీర్పుతో మరో గుణపాఠం నేర్పి ఓటమిలో ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడు అందుకోలేని రికార్డును రాహుల్ గాంధీకి కట్టబెట్టారు. ఇన్ని ఓటములకు ప్రపంచంలో ఏ నాయకుడు నాయకత్వం వహించి ఉండడు. ఇప్పటికైనా కుట్ర రాజకీయాలు దేశ వ్యతిరేక ఆలోచనలకు స్వస్తి పలకాలని లేదంటే ఇదే తరహా తీర్పులే పునరావృతం అవుతాయి.గత సంవత్సర కాలంలో జరిగిన దాదాపు అన్ని ఎన్నికలలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్గఢ్, ఒడిశా, హర్యానా, మహరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలలోనూ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంలో 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమనికి దేశ రక్షణకు చేపట్టిన చర్యలకు, జాతీయవాద రాజకీయాలకు ప్రజలు మద్దతు తెలుపుతూ అప్రతిహత విజయాలను బీజేపీ పార్టీకి అందించారు. మోదీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో ప్రపంచానికి విశ్వ గురువుగా దేశాన్ని నిలిపడం, అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పాలన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి, జిల్లా నాయకులు కూర సురేంద్రర్ రెడ్డి , అమీరిశెట్టి రమేష్, శ్రీపతి శివ, దుస్సా శివ, దుస్సా రాజయ్య, కూర రఘోత్తం రెడ్డి, బొడ్డు రాజేందర్, ధనవేణి కుమార్, చెన్నూరి శ్యామ్, కరట్లపెల్లి సాయి, సంగి సంపత్ , మంద వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక హక్కులను బడా పెట్టుబడు దారులకు తాకట్టు పెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**● మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ**

**● తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా**





**బయ్యారం,నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు,కార్మిక హక్కులను హరించి వేస్తూ మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక నూతన చట్టాలను తీసుకొస్తూ కార్పొరేట్, పెట్టుబడి దారులకు ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నల్ల చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మధు, సిపిఐ జిల్లా నాయకులు సారిక శ్రీను, టి యు సి ఐ జిల్లా నాయకులు బిల్లా కంటి సూర్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు, సనప పుమ్మయ్య,సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎస్కె మదార్లు మాట్లాడుతూ.......బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎం ఎస్ పి చట్టం చేస్తామని పార్లమెంటులో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు. సాక్షాత్తు పార్లమెంటులో ఈ చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించిన మోడీ ప్రభుత్వం రద్దు చేయక పోవడం రైతులను మోసం చేయడమేనని,44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని వారు విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ పెట్టుబడి దారులకు,పరిశ్రమల యజమానులకు ఉపయోగ పడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని,తక్షణమే నాలుగు కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతుందని,రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొందరికే చేసిందని, మాఫీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు చెరువు ద్వారా బయ్యారం చెరువుకి అనుసంధానం చెయ్యాలని, కనీసపు మద్దతు ధర చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రాలలో దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, రైతాంగ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ర్యాలీలో అఖిలపక్ష రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల నేతలు మరియు వివిధ పక్షాల మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నర్సింగ్ అధికారి పరీక్ష

**రామగిరి:నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నర్సిం గ్ అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.ఉదయం జరిగిన పరీక్షలో 150 మందికి 9 మంది గైర్హాజరు కాగా 141 మంది హాజరైనారు.ఒకరు నిర్ణిత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాయడానికి అనుమతించలేదు.మధ్యాహ్నం జరిగిన పరీక్ష లో 150 మందిలో కేవలం ఇద్దరు గైర్హాజరు కాగా 148 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు.రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎలాంటి అ వాంఛనియాసంఘటనలుజరగకుండాబందోబస్త్ నిర్వహించారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ ఎవరు.. ప్రజా ప్రతినిదా.. ప్రభుత్వ ప్రతినిదా..

**● ప్రణవ్‌కు ఏ ప్రోటోకాల్ ప్రకారం పోలీసు భద్రత, బందోబస్తు కల్పించారు.. అసలు ఆయన సిఎంఆర్ ఫ్ చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు**

**● చెక్కులు ప్రభుత్వానివా.. లేక కాంగ్రెస్ పార్టీవా**

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత వోడితల ప్రవీణ్ కుమార్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ అసలు ఆయన ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిదా లేక కాంగ్రెస్ ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తా..? అనే విషయం తెలియడం లేదని, . ఎందుకంటే వీణవంకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏ ప్రోటోకాల్ ప్రకారం ప్రణవ్ కు పోలీస్ ఎస్కార్ట్ , బందోబస్తు కల్పించిందనే విషయం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రభుత్వానివా లేక , కాంగ్రెస్ పార్టీ వా అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉందని , అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు పార్టీ వ్యక్తుల కోసం పనిచేయడంపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు . ఎలాంటి అర్హత లేకుండా ప్రభుత్వ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తామని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో వీణవంక మండల బీజేపీ అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహారాజు, బీజేపీ సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాలరవీందర్, ఐ టి సెల్ కన్వీనర్ వినోద్,ఎనగంటి శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, శివరాత్రి శంకర్,నవీన్, హరీష్, శివ, సదానందం తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా మెట్టుగుట్ట దేవాలయంలో కార్తీక మాస వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ కాజీపేటలోని మెట్టుగుట్ట స్వయంభు రామలింగేశ్వర దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని గత 20 రోజులుగా భక్తుల రాకతో ఆలయ ఆధ్యాత్మిక ప్రాంగణం శోభాయమానంగా విరాజిల్లుతోంది. ముందుగా ప్రధాన ఆలయ అర్చకులు ఆకాశదీపం వెలిగించారు. స్వయంభు రామలింగేశ్వర దేవాలయం శివస్మరణతో మార్మోగాయి. పరమేశ్వరుడు స్వయంభుగా వెలసిన ఈ దివ్య క్షేత్రంలో రామచంద్ర మూర్తి కూడా ఆయనకు అభిముఖంగా నిలిచి భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో వెలిగించిన దీపోత్సవాలు దేదీప్యమానంగా వెలుగులు నింపాయి. శనివారం సాయంత్రం రామలింగేశ్వర ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఈవో శేషు భారతి దంపతులు, రామలింగేశ్వర కవ్వాన్స్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మాడిశెట్టి రాజేష్ కుమార్–జ్ఞానేశ్వరి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని, పరమ శివునికి విలువ పత్రాలు, పూలు, కుంకుమ, పసుపు లతో అభిషేకంతో చేసి, పండ్లను ఆ దేవ, దేవునికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్, ఆలయ అర్చకులు అభిలేష్, సత్యనారాయణ శర్మ, అర్చకులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.





